టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 9
సంచిక : 24
పేజీలు : 3
శనివారం 23 ఆగస్టు, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఉపాధిహామీ
# చట్టరీత్యా కల్పించిన హక్కు



### సామాజిక, వ్యక్తిగత ఆస్తులను సృష్టించాలి
### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీ మీడియా ఆగస్టు 22 , రఘునాథపాలెం :**

ఉపాధిహామీ పనుల క్రింద సమాజానికి, వ్యక్తులకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పనుల జాతర-2025 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఉపాధిహామీ క్రింద 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు అంగడాల నాగమణి కి చెందిన పౌల్ట్రీ షెడ్లు, 1 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు కేతినేని ద్రౌపది కి చెందిన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఉన్న వ్యవసాయం, ఎంత మేర భూమి ఉన్నది, ఏ ఏ పంటలు పండిస్తున్నది, రైతు భరోసా ఖాతాల్లో జమ అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పశు సంపద ను పెంచితే అదనపు ఆదాయంతో, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కలెక్టర్ తెలిపారు.అనంతరం బుడిదంపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి, ఉపాధిహామీ క్రింద చేపట్టిన పనులలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవాలు, చేపట్టాల్సిన పనులకు శంఖుస్థాపనలు పనుల జాతర-2025 కార్యక్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పూర్తయిన పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్డులకు ప్రారంభోత్సవం చేశామన్నారు. ఉపాధిహామీ అనేది పని కల్పనకు చట్టరీత్యా ఉన్న హక్కని కలెక్టర్ అన్నారు. ఇంతకుముందు పూడికతీత తదితర పనులు ఉపాధిహామీ ద్వారా చేపట్టేవారని, కాలక్రమేణా సమాజానికి, గ్రామస్థులకు అందరికి ఉపయోగపడే పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్లాంటేషన్, పామాయిల్ తోటల పెంపకం, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు.



ఉపాధిహామీ ద్వారా 262 రకాల పనులు పూర్తి ఉచితంగా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాంటేషన్, తోటల పెంపకం, రహదారులు, పౌల్ట్రీ, గేదెలు, మేకలు, గొర్రెల షెడ్లు, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన తదితరాలున్నాయన్నారు. మెటీరియల్, వేజ్ కాంపోనెంట్ ల ద్వారా 100 రోజుల పని కల్పిస్తున్నట్లు అన్నారు.ఈ సంవత్సరం 67 కోట్ల రూపాయల వ్యయంతో ఉపాధిహామీ పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గ్రామానికి సంబంధించి అవసరమైన పనులు గ్రామసభ తీర్మానం తో చేపడతామన్నారు. గ్రామసభలు పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉపాధిహామీ పనుల నిర్వహణలో బుడిదంపాడు గ్రామం ఆదర్శంగా నిలవాలని, చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. వంద రోజుల ఉపాధిహామీ పని పూర్తిచేసిన వారిని, దివ్యా%శీ%గ ఉపాధిహామీ కూలీ పేరం రమాదేవిని ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్ లబ్ధిదారులు అంగడాల నాగమణి, కేతినేని ద్రౌపది లకు యూనిట్ కు సంబంధించి చెక్కులను కలెక్టర్ అందజేశారు.గ్రామంలో సమస్యలు, పారిశుద్ధ్యం గురించి సంబంధిత అధికారులకు, కలెక్టర్ ఆదేశాలిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ఎంపీవో శ్రీనివాస రెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సయ్య, బుడిదంపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**టి మీడియా, ఆగస్టు 22,పినపాక ప్రతినిధి:**

కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం మణుగూరులోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల మరియు తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల ,వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కలెక్టర్ తరగతి గదులు, భోజనశాల, వసతి గృహాలు, పాఠశాల పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. హాస్టల్ తనిఖీ సమయంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత, త్రాగునీరు, మంచం, దుప్పట్లు, స్నానాల



గదులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం,



భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ గారు సూచించారు.తరగతి గదులను సందర్శించిన ఆయన, విద్యార్థు ల చదువుపై ఆసక్తి,

మిగతా 3లో...



# నిధులను సమర్థవంతంగా వినియోగించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- పీఎం శ్రీ పాఠశాలపై సమావేశం

**టీ మీడియా ఆగస్టు 22 , ఖమ్మం:**

జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలకు కేటాయించిన నిధులు సమర్థవంతంగా వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పీఎం శ్రీ పాఠశాలలపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, పాఠశాల నిర్వహణ గ్రాంట్ క్రింద మంజూరు చేసిన నిధులను వినియోగించిన తీరు వివరాలను అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు దేశంలో ఇతర ప్రాంతాల కళలు, సంస్కృతి పట్ల అవగాహన ఉండేలా కార్యక్రమాల అమలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలకు అందించిన నిధుల వినియోగానికి సంబంధించి పిపిఏ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. యూత్, ఎకో క్లబ్ నిధుల వినియోగం జాగ్రత్తగా వాడాలని అన్నారు. న్యూస్ పేపర్, మ్యాగజైన్ పిల్లలకు అవసరమైనవి పాఠశాలలకు వేయించాలని అన్నారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్ నుంచి చిన్న, చిన్న మరమ్మత్తు పనులు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగ పద్మజ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎల్.డి.ఎం., పీఎం శ్రీ పాఠశాల హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం తయారు ముఠా అరెస్ట్

- నిందితుల్లో ఖమ్మం ఆర్ఎంపీ



**టీ మీడియా,ఆగస్టు22, మహబూబాబాద్:**

పట్టణంలో అక్రమంగా నకిలీ మద్యం తయారు చేస్తున్న ముఠా అరెస్ట్, వారి వద్ద నుండి సుమారు 4 లక్షల విలువ గల నకిలీ మందు స్వాధీనం చేసుకున్న మహబూబాబాద్ జిల్లా పోలీసులు ప్రెస్ మీట్ లో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీసుధీర్ రాంనాథ్ కెకన్ మహబూబాబాద్ టౌన్ పోలీస్ వారికి ఇల్లందు రోడ్డు లోని జ్యోతిబసు నగర్ కాలనీలో ఇనాని రాజగోపాల్ అనునతని గోదాములో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా నకిలీ/కల్తీ మద్యం తయారు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం రాగా, మహబూబాబాద్ టౌన్ మహబూబాబాద్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా అట్టి గోదామును తనిఖీ చేయగా అందులో కొంత మంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా స్పిరిట్ తో నకిలీ మద్యం తయారు చేసి ఉండగా వారిని పట్టుకొనయినది.వరంగల్ జిల్లా శాయంపేటకు చెందిన అల్లం రవీందర్ అనునతను గతంలో మధ్యప్రదేశ్ నుండి అక్రమంగా తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి వాటిని వరంగల్ ప్రాంతంలో ఎక్కువ ధరకు అమ్మేవాడు. ఆ క్రమంలో మహారాష్ట్ర రాష్ట్రం, నాగపూర్ కు చెందిన ఆశీష్ ఠాకూర్ అనునతను పరిచయం కాగా అతను కూడా అల్లం రవీందర్ లాగా

మిగతా 3లో...

# సింగరేణి పర్సనల్ డిపార్ట్ మెంట్ సమావేశం

**టి మీడియా, ఆగస్టు 22,పినపాక ప్రతినిధి:**
సింగరేణి మణుగూరు ఏరియా జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం డీజీఎం పర్సనల్ ఎస్. రమేష్ అధ్యక్షతన ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ లకు సంబంధించిన సంక్షేమ అధికారులు, పి.ఓ.ఏ లు , ఆయా డిపార్ట్ మెంట్ ల మినిస్ట్రియల్ స్టాఫ్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ ముందుగా 2020 నుండి 2024 వరకు గైర్హాజరైన కార్మికుల చార్జిషీట్ ఎంక్వైరీ ప్రక్రియ సమీక్షించారు. అనంతరం ఇతర కారణాల వల్ల చార్జిషీట్ పొందిన ఉద్యోగుల ఎంక్వైరీ స్టేటస్ ను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ, సంక్షేమ విభాగ%శీ% విధులు ఎంతో బాధ్యతాయుతమైనవని,31 డిసెంబర్2024 వరకు పికేఓసి, కేపియూజి, ఎంఎన్జిఓసి పి, కేసిహెచ్‌పి, ఏరియా వర్క్ షాప్ %ఒ% ఏరియా హాస్పిటల్ మరియు ఇతర విభాగాలకు సంబందించిన కారుణ్య నియామకాల/ మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి సకాలంలో క్లెయిమ్స్ పూర్తి చేయాలని సూచించారు. ఉద్యోగుల పదవి విరమణ బెనెఫిట్స్, సి.ఎం.పి.ఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ, హెచ్.బి.ఏల్.ఐ.ఆర్.ఎస్/ సిపిఆర్ఎంఎస్ క్లెయిమ్స్ కొరకు సంబంధిత ఉద్యోగుల నుంచి తగిన డాక్యుమెంట్స్ తీసుకొని వాటిని సకాలములో క్లియర్ చేయాలన్నారు.కోర్ట్ కేసుల పురోగతి వివరాలు వెబ్సైట్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగుల కాంట్రాక్ట్ ఉద్యోగుల కార్పొరేట్ సాలరీ అకౌంట్ ఓపెనింగ్ వివరాలు ఎప్పటికప్పు అడిగితెలుసుకోవాలన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు గైర్హాజరు ఉద్యోగులకు ఉద్యోగం విలువ తెలిసి వచ్చేలా కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు.2024 లో గైర్హాజర్ ఉద్యోగులకు, 30 జూన్ 2025 వరకు 50 లోపు మస్టర్లు చేసిన ఉద్యోగులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. క్వార్టర్స్ నియామకం, పీనల్ రెంట్, హెచ్ఆర్ఏ, క్వార్టర్స్ ఎప్పటికప్పుడు డీజిటలైజేషన్ చేయాలని సూచనలిస్తూ అర్హత గల పెన్షన్ హోల్డర్స్ యొక్క రివైజ్డ్ పిపిఓ ఇష్యు చేయడానికి సంబందిత పత్రాల సేకరణ వివరాలను తెలుసుకున్నారు. మాజీ ఉద్యోగులు సిపిఆర్ఎంఎస్ మరియు పెన్షన్ రెన్యువల్ కొరకు మీసేవ సెంటర్ లో రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి , సీనియర్ పిఓలు సింగు శ్రీనివాస్ , వి రామేశ్వర రావు , డి. నరేశ్ , మేనేజ్మెంట్ ట్రైనీ( పర్సనల్) సాయి శ్వేత , ఎస్ చంద్రకిరణ్ , వంశీ కృష్ణ, సాయి మౌనిక మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ మధు , అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎం. నరసింహ రావు , ఓసి-4 పిఏ ఎండి షాబుద్దీన్ , అన్ని విభాగాల మినిస్ట్రియల్ స్టాఫ్ పాల్గొన్నారు.




# రాష్ట్రంలో అభివృద్ధి జాతర

- గాదెపాడు జీపీ కార్యాలయం ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీ మీడియా,ఆగస్టు22, సింగరేణి (కారేపల్లి) :**
రాష్ట్రంలో అభివృద్ధి జాతర నడుస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు.గురువారం కారేపల్లి మండలం గాదెపాడులో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో నడిపిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి రాజనీతిజ్ఞుడని కొనియాడారు. కేంద్రంలోని బీజేపీ సహకరించకపోయినా, ప్రతిపక్షం అభివృద్ధికి అటంకం పరుస్తున్నా ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి సాగిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తూ వారి మొహంలో అనందాన్ని చూస్తున్నట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ, బీఆర్ఎస్ తోడ్కె ఆటంకాలు సృష్టిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్, బీజేపీ కుతంత్రాలను గమనిస్తున్నారని వారి తగిన బుద్ది చెప్తారన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల స్పెషల్ ఆఫీసర్ చందన్‌కుమార్, డీఎల్‌పీవో టీ.రాంబాబు, ఐటీడీఏ డివిజన్ ఇంజనీర్ బానోత్ రాజు, తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, స్థలదాత దాచేపల్లి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## ఉపాధి హామీ పనుల జాతర

**టీ మీడియా, ఆగస్టు 22, ముదిగొండ :**
ముదిగొండ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనుల జాతర లో భాగంగా ముదిగొండ లో పశువుల షెడ్డు ప్రారంభించి చెక్కు అందజేశారు అనంతరం న్యూ లక్ష్మీపురం లో నర్సరీలో పని చేసే గ్రామ పంచాయితీ వర్కర్ రవీందర్, వనసేవ వెంకన్న ను సన్మానించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం పని కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు దేగల సురేష్, రామకృష్ణ, టీఏ రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉసికల రమేష్, మహ్మద్ అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వాసులకు డాక్టరేట్

**టి మీడియా, ఆగస్టు 22,పినపాక ప్రతినిధి:**
ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో అశ్వాపురం మండలం నుండి ఇద్దరు విద్యార్థులు డాక్టరేట్ పొందారు. మొండి కుంటలోని కళ్లెం ఇంద్రారెడ్డి - మంజుల దంపతుల కుమారుడు సాయి సుధీర్ రెడ్డి వాణిజ్యశాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి శ్రీనివాసరావు పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేశాడు. నెల్లిపాక బంజర పంచాయతీలోని టేకుల గుట్టకు చెందిన అమరపురి రామకృష్ణ -సోమేశ్వరి దంపతుల కుమారుడు త్రినాథ్ భౌతిక శాస్త్రంలో ప్రొఫెసర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ పర్యవేక్షణలో పిహెచ్డి పూర్తి చేశాడు.ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో ఇరువురు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మరియు ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి నారాయణన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందారు.మండలం నుండి ఇద్దరు విద్యార్థులు డాక్టరేట్ పొందడంతో, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, మండలవాసులు అభినందనలు తెలిపారు.





# యువకుడు ఆత్మహత్య

**టి మీడియా, ఆగస్టు 22,లక్ష్మీదేవిపల్లి :**
వేధింపులు తాళలేక మనస్థాపంతో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చిలక గ్రామ పంచాయతీ పరిధి పాత బంగారు చిలక గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పాత బంగారు చిలక గ్రామానికి చెందిన కోడిరెక్కల సుధీర్(24)కు గ్రామంలో ఓ అక్రమ సంబంధం విషయం తెలుసంటూ అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రచారం చేస్తున్నారు. సుధీరపై అసత్య ప్రచారాలను ముమ్మరం చేయడంతో పాటు వారు బెదిరింపులకు సైతం పాల్పడ్డారు.దీంతో వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్‌లో వారి పేర్లు రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. సూసైడ్ లేఖ ఆధారంగా సుధీర్ తండ్రి లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో నిందితులపై ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా ఫిర్యాదులో నిందితుల పేర్లు తొలగించేందుకు ఓ పార్టీకి చెందిన నాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.



## విద్యుత్ శాఖ - పొలం బాట

**టీ మీడియా ఆగస్టు 22 ముదిగొండ:**
మండల పరిధిలోని కట్టకూరు గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో "విద్యుత్ శాఖ- పొలం బాట "కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు కెపాసిటర్స్ ఉపయోగాల గురించి మరియు రైతులు విద్యుత్ మోటర్లు/ ట్రాన్స్ఫార్మర్స్ దగ్గర తీసుకోవాల్సిన భద్రత చర్యచర్యల గురించి వారికి వివరించడం జరిగింది. అదేవిధంగా రైతు సోదరులు తమ యొక్క ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఫీజులు వేయటం గాని లైన్స్ దగ్గర రిపేర్ చేయడం అనేది సొంతంగా చేయవద్దని డిపార్ట్మెంట్కు సంబందించిన అధికారులకు సమాచారం అందించి రిపేర్ చేయించుకోవాలని కోరడం జరిగింది. అదేవిధంగా రానున్న వినాయక చవితి వేడుకలను జరుపుకునే వినాయక మండపాల దగ్గర నాణ్యమైన వైర్లు/పరికరాలను వాడుకొని విద్యుత్ భద్రతా సూత్రాలను పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని మండల విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాస్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.




## చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**టి మీడియా, ఆగస్టు 22,పినపాక ప్రతినిధి:**
ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవి 70 వ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో చిరంజీవి అభిమాన సంఘం మండల అధ్యక్షుడు మడిపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు మడిపల్లి సతీష్, శెట్టిపల్లి శేఖర్, మిర్యాల బాలకృష్ణ, బోగవతపు సతీష్, గిద్దె నరసింహారావు, మచ్చ మధు, మడిపల్లి విజయలక్ష్మి, శెట్టిపల్లి సునీత, గద్దల శ్రావణి, ఇసంపల్లి ఈశ్వరమ్మ, మడిపల్లి సాదిక్, గద్దల వినయ్, నిఖిల్, గద్దల శ్రీలత,అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## మీ సేవ చేయడానికి ఉన్నాము

- ఎస్సై గుమ్మడి హరిత

**టీ మీడియా, ఆగస్టు 22, ముదిగొండ :**
మండలంలోని ముత్తారం గ్రామ పరిధిలోని ఎస్ హెచ్ ఓ సీఐ వడ్డేపల్లి మురళి ఆదేశాల మేరకు ఎస్సై గుమ్మడి హరిత ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాల గురించి, ముత్తారం గ్రామ ప్రజలకు, యువతకు అవగాహన కల్పించారు.ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని సైబర్ నేరాలతో చాలామంది మోసపోతున్నారని తెలిపారు. మోసాలకు గురికాకుండా పోలీస్ చేత సైబర్ నేరాల పట్ల ఉండవలసిన జాగ్రత్తల గురించి గ్రామంలో అవగాహన కల్పించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఉంచుకునే విధంగా గ్రామ అభివృద్ధి కమిటీ నిర్మించుకోవాలని తెలిపారు , ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి, వినాయక చవితి వస్తున్న సందర్భంగా ఈ గొడవలు లేకుండా గ్రామం ప్రశాంతంగా ఉండాలి, యువత గంజాయి మత్తులో, మద్యం మత్తులో గాని బహిరంగంగా కనపడితే పోలీస్ శాఖ వారి 1909,100 నెంబర్లకు కాల్ చేస్తే మేము అందుబాటులోకి వచ్చి అరికడతామని తెలియజేశారు. దొంగతనంగా మోటర్లు పాటు ఇంకా ఏ విధమైన దొంగతనాలు జరిగిన పట్ల పోలీస్ శాఖకు తెలియజేయగలరు,మీకు మేము చేవ చేయడానికి ఉన్నాముఅని ఎస్సై గుమ్మడి హరిత తెలిపారు. గ్రామ ప్రజలు, యువత మా గ్రామం నుండి ఇసుక రాత్రి, పగళ్ళు విపరీతంగా తిరుగుతున్నాయి, రైతుల యొక్క మోటార్లు, కరెంటు వైర్లు, దొంగతనానికి గురి అవుతున్నాయని, గ్రామాలలో జరిగే నష్టపోయే విషయాల పట్ల పోలీస్ శాఖ దృష్టి సారించాలని ఎస్సై గుమ్మడి హరితకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఏఎస్ఐలు, శ్రీనివాసరావు, సాంబశివరావు, కానిస్టేబుల్స్నుంజి, అంజయ్య, కృష్ణ,శివ, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.



## బంజారా సేవ సంఘ్ మండల అధ్యక్షుడిగా అనిల్ నాయక్

**టీ మీడియా,ఆగస్టు22, సింగరేణి (కారేపల్లి)**
అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ (ఏఐబీఎస్ఎస్) మండల అధ్యక్షుడిగా భాగ్యనగ తండాకు చెందిన గుగులోత్ అనిల్ నాయక్ ను, జిల్లా అధ్యక్షుడు భూక్య రాంకిషోర్ నాయక్ ను నియమించారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనిల్ నాయక్ నియామక పట్ల రాష్ట్ర కార్యదర్శి అజ్మీర వీరన్న నాయక్ హర్షం వ్యక్తం చేశారు.



